నేటితో ఆఖరు..
- నామినేషన్ల దాఖలుకు ముగియనున్న గడువు
- రేపటి నుంచి పరిశీలన.. 29న ఉపసంహరణ ప్రక్రియ

9

బుధవారం ఉష్ణోగ్రత
గరిష్ఠం : 41.0°C
కనిష్ఠం : 24.0°C

కావలెను
ప్రముఖ కళాశాల కొరకు మీ ఏరియాలోనే పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్లుగా వాక్చాతుర్యం కలిగిన డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
ఇంటర్వ్యూ తేది : 28-04-2024 ఉదయం 10 గంటలకు.
సంప్రః 7674964050



మడికొండలో జరిగిన కాంగ్రెస్ జన జాతరకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి

వరంగల్‌కు వన్నె తెస్తా..

అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి

- అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటుకు కృషి
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ప్లాంట్
- ఓరుగల్లును ఉత్తర తెలంగాణ హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతాం..
- అంతర్జాతీయ ప్రమాణాలతో టెక్స్‌టైల్ పార్క్
- హైదరాబాద్ తరహాలో ఓఆర్ఆర్
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కడియం శ్రీహరి అనుభవాన్ని వాడుకుంటా..
- భారీ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు
- కేయూకు త్వరలో కొత్త వీసీ నియామకం
- వరంగల్‌పై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- మోదీ, కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజం
- జనజాతర సభకు భారీగా తరలొచ్చిన జనం

వరంగల్ మహా నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మడికొండలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ తరహాలో జిల్లాను అభివృద్ధి చేస్తామంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాపై వరాల జల్లు కురిపించారు. ఎడ్యుకేషన్, హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. - ఆంధ్రజ్యోతి, హనుమకొండ

వివరాలు : 9లో..



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

2024 ఇంటర్ ఫలితాలలో తేజస్ విద్యార్థుల ప్రభంజనం

MPC- I Year 466/470 S. Varshith HT No.2438110048
MPC- II Year 987/1000 D. Rathna Kumari HT No.2438210362

Jr. MPC
465 B. Shashanth - HT: 2438112687
465 P. Rakshitha - HT: 2438109764
464 B. Rajesh - HT: 2438107209
464 N. Manisha - HT: 2438112642
462 S. Ashwitha - HT: 2438109606
461 K. Gopichand - HT: 2438111984
460 D. Charan - HT: 2438108830
460 K. Mounika - HT: 2438107575

Jr. BiPC
429 G. Nakshtra - HT: 2438107377
426 R. Siri Valli - HT: 2438110439

Sr. MPC
986 P. Ashrutha - HT: 2438210219
982 E. Hema - HT: 2438207728
982 K. Bhavani - HT: 2438210793
982 E. Laxman - HT: 2438211789

Recognised by Govt. of T.S. (RC No. 017/E1-1/2010-11)
Under the Management of Teaching Professionals
College Code:38246
TEJAS JUNIOR COLLEGE
Admission Block: Near Swimming Pool, Balasamudram, HANUMAKONDA
Cell: 8099928033, 8099928066



ఎస్.నందిత (ఎంపీసీ - 993)
సీహెచ్.తేజస్విని (బైపీసీ-992)
మేడిశెట్టి నాగహర్షిత (ఎంపీసీ ఫస్టియర్ - 468)

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయభేరి

వివరాలు : 6లో..

- అత్యున్నత ఫలితాలతో విద్యార్థుల ముందంజ

షైన్ జయకేతనం

- ఫస్ట్, సెకండియర్‌లో అత్యుత్తమ ఫలితాలు

సరయురెడ్డి (ఎంపీసీ-992)

శివాని విశ్వరూపం

- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

సాయిజా-468 (ఎంపీసీ-ఫస్టియర్)

28న వరంగల్‌లో కేసీఆర్ రోడ్‌షో

- స్థలాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు బుధవారం హనుమకొండ అంబేద్కర్ కూడలి, పెట్రోల్‌పంపు కూడలి, హనుమకొండ చౌరస్తాలో స్థలాలను పరిశీలించారు. కేసీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా రోడ్‌షో నిర్వహించనున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ చైర్మన్‌లు నాగుర్ల వెంకటేశ్వర్లు, బొల్లం సంపత్ కుమార్, మెట్టు శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, తదితర బీఆర్ఎస్ జిల్లా నాయకులున్నారు.



హనుమకొండ పెట్రోల్ పంపు జంక్షన్ సమీపంలో స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘోర రోడ్డు ప్రమాదం

- బస్సును ఢీకొట్టిన బైక్
- నలుగురు యువకుల మృతి
- ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన

6

ఇంటర్మీడియట్ 2024 ఫలితాలలో 'షైన్' విద్యార్థుల ప్రభంజనం

I-MPC IPE TOPPERS
468 R. SANJAY HT.No.2438105683
467 M. VARUN SANDESH HT.No.2438106237
467 G. VIKAS HT.No.2438106613
466 B. KASTHURI HT.No.2438101612
466 D. ANUVARSHINI HT.No.2438102361
466 G. MONISH HT.No.2438106816
466 B. ANUSHA HT.No.2438101637
466 CH. SRITHAN HT.No.2438102856
466 M. TEJASWINI HT.No.2438101904
466 V. BHARGAVI HT.No.2438101417

I-BPC IPE TOPPERS
436 D. INDHU HT.No.2438104737
436 K. SAHASRA HT.No.2438103040
436 S. SAI PRASHANTHI HT.No.2438105968
436 Y. CHANDANA HT.No.2438101585
436 E. SAHITHI HT.No.2438104400
436 V. NIVEDITHA HT.No.2438104949
435 G. KEERTHANA HT.No.2438102255
435 T. VENKATA SHIVANI HT.No.2438104511
435 B. SIDDHU HT.No.2438106233
434 K. SHARANYA HT.No.2438104178
T. HASINI HT.No.2438104610
M. RAMYA HT.No.2438104623

II-MPC IPE TOPPERS
992 V. SARAYU HT.No.2438203066
987 P. VEDA HT.No.2438203314
986 SIMI RIZA HT.No.2438205281
986 B. SANJAY HT.No.2438202195
986 T. VINAY HT.No.2438205314

II-BPC IPE TOPPERS
991 T. HOMAPRIYA HT.No.2438202138
990 B. SRIPOOJA HT.No.2438203136
979 B. NIKHIL HT.No.2438202757
977 V. RITHVI HT.No.2438201855
975 R. DHANASMITHA HT.No.2438202891

C.Code: 38210
SHINE
SHINE JUNIOR COLLEGES
Balasamudram, Hanumakonda. Contact: 8790956956, 9885560555

షైన్ విద్యార్థుల జయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న మూగుల కుమార్ యాదవ్ తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాలల విద్యార్థులు మరోసారి జయకేతనం ఎగురవేశారని షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగుల కుమార్‌యాదవ్ అన్నారు. షైన్ జూనియర్ కళాశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగుల రమ, జె.శ్రీనివాస్, ఐఐటీ కోఆర్డినేటర్లు మూగుల రమేష్ యాదవ్‌తో కలిసి కుమార్‌యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వినూత్న పద్ధతుల్లో విద్యాబోధన చేయడంతోనే ప్రతీ ఏడు ఇంటర్ ఫలితాల్లో షైన్ విద్యార్థులు వరుసగా జయకేతనాలు ఎగువేస్తున్నారన్నారు.

ఎంపీసీ ఫస్టియర్‌లో ఆర్.సంజయ్ 468, ఎం.సంజయ్ 467, జి.వికాస్ 467 మార్కులతో ఏడుగురు విద్యార్థులు 466 మార్కులు, 8మంది 465 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో కె.సహస్ర 436, డి.ఇందు 436, వై.చందన 436, ఇ.సాహితి 436, బి.సాయినివేదిత 436 మార్కులు సాధించగా, ముగ్గురు విద్యార్థులు 434, ఇద్దరు 430 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో వి.సరయు 992, పి.వేద 987 మార్కులు సాధించగా, ముగ్గురు విద్యార్థులు 986 సాధించగా, బైపీసీలో టి.హేమప్రియ 991, బి.శ్రీపూజ 990 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ సెకండియర్‌లో 25 మందికి పైగా 750 మార్కులు, బైపీసీలో 20 మందికి పైగా 960 మార్కులు, ఫస్టియర్ ఎంపీసీలో 45 మందికి పైగా 460కి పైగా మార్కులు సాధించారు. బైపీసీలో 15 మంది విద్యార్థులకు పైగా 430 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయభేరి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు మరోమారు తిరుగులేని జయకేతనం ఎగురవేశారని ఆ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి అన్నారు. బుధవారం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డిలతో కలిసి వరదారెడ్డి అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో మేడిశెట్టి నాగ హర్షిత, కందుకూరి అనూష, ఎం.శరణ్య, బి.రిత్విక్, కె.ప్రజ్వలితరెడ్డి, టి.తారకరాము, డి.మోనల్, పి.ఆశ్రిత, ఐ.రష్మిత, బి.శ్రీనిధి, కె.హాసిని, ఎస్.విశాల్, ఎం.సాయిప్రియ తదితరులు 468 మార్కులు సాధించారు.



పి. హన్సిక



కె.అనూష



సీహెచ్.వినయ్‌కుమార్

అలాగే బైపీసీలో చెన్న వినయ్‌కుమార్‌తోపాటు మరో ఇద్దరు 438 మార్కులు సాధించారు. ఎంఈసీలో ఇద్దరు విద్యార్థులు 495 మార్కులు సాధించగా, సీఈసీలో ముగ్గురు విద్యార్థులు 490కి పైగా మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో ఎస్.నందిత 993, జి.మణిదీప్‌రెడ్డి 992, జి. జగదీశ్వర్, కె.అనుదీప్, సీహెచ్. హన్సిక, పి.హన్సికలు 990 మార్కులు, ఎం.వైశాలి, ఎస్.వినూత్న, టి.ప్రభాస్, కె.సౌమ్య, జి.హర్షిత, ఎస్.వైష్ణవి, ఎస్.నమిత, పి.సాయివైష్ణవి తదితరులు 990 మార్కులు సాధించారు. బైపీసీలో వి.తేజస్విని 992, సీహెచ్.అక్షిత, సీహెచ్.తేజస్విని 990 మార్కులు సాధించారు.

శివాని విద్యార్థుల విశ్వరూపం



విద్యార్థులను అభినందిస్తున్న శివాని కళాశాల యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు విశ్వరూపం ప్రదర్శించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఇంటర్ ఫలితాల్లో ప్రతీ ఏడాది శివాని విద్యార్థులు కళాశాల పేరును రాష్ట్ర వ్యాప్తం చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాళ్లు జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేష్, ఎ. మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితో కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో చీర్ల సాయిజ 468, మేడిశెట్టి యశస్వినీ 467, వేల్పుల అజయ్ 467, పూజారి జెమిని 467, కొత్తకొండ ఆకాంక్ష 467, గుగులోత్ తరుణ్ 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మూడు సుస్మిత 436, గుండ హన్సిక 436, కడారి కౌశిక్ 435, ఆరే హసిని 435, హనుమకొండ శివాని 435, కుమ్మరికుంట్ల జ్యోతిర్మయి 435 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో పెసల చైతన్య 989, తిప్పారపు గణేష్ 989, రావుల నందిని 989, వెలుదండి హారిక 988, దాసరి శ్వేత 988 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కంకటి హారిక 981 మార్కులు సాధించగా, బక్క సింధుజ 980 మార్కులు సాధించారు.

తేజస్ జయభేరి



ఎస్.వర్షిత్



జి.నక్షత్ర



డి.రత్నకుమారి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించినట్లు ఆ కళాశాల డైరెక్టర్లు పి. అశోక్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, ఎస్.కవిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో ఎస్. వర్షిత్ 466, బి.శశాంక్ 465, పి.రక్షిత 465, బి.రాజేష్ 464, ఎస్.మనీషా 464 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో జి.నక్షత్ర 429, ఆర్.సిరివల్లి 426 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో డి.రత్నకుమారి 987, పి. అశ్రుత 986, ఇ.హేమ 982, కె.భవాని 982 మార్కులు సాధించారు.

రెజోనెన్స్ హవా



విద్యార్థులను అభినందిస్తున్న రెజోనెన్స్ యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రెజోనెన్స్ విద్యార్థులు హవా కొనసాగించారు. చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, రమ్య, గోపాల్ రావు విద్యార్థులను అభినందంచారు. ఎంపీసీ ఫస్టియర్‌లో బి. వెంకట్, టి. చందన, ఎం.కారుణ్య, వి.అన్వేష్, 468 మార్కులు సాధించారు. బైపీసీలో డి.త్రిలోచని, నిధాఫర్హీన్, 437 మార్కులు, బైపీసీ సెకండియర్‌లో కె. చంద్రహాసిని 992, ఎంపీసీలో జి. సంజయిని 989, ఎస్. కృష్ణచైతన్య 988 మార్కులు సాధించారు. వీరితో పాటు 180 మంది 460 మార్కులకు పైగా, 139 మంది 950కి పైగా మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఏకశిల జయకేతనం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఏకశిల విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎం.తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాళ్లు సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో కలిసి ఆయన అభినందించారు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో జె.లక్షణ 467, జి. స్నేహ 467, జె.ప్రతీశ్వర్ 455, జి.వీరేష్ 466, సీహెచ్.మేఘన 465, ఎ.వర్షిని 465, ఎ.సాహిత్య 465 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వి.సంజన 436, కె.సాత్విక 436, కె.భవాని 435 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో సుమయాతస్నీర్ 485, వి.శ్రీనిత్య 480 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో డి.వర్షిత 988, టి.శ్రీవర్ధిని 987 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో డి. సుమనశ్రీ 986, డి.పద్మరేఖ 986 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో ఎస్కే హీన 986 మార్కులు సాధించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏకశిల కళాశాల చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు

విజయదుందుభి మోగించిన మోషన్ కళాశాల

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రాజస్థాన్ కోట మోషన్ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి మార్కులతో విజయదుందుభి మోగించిందని ఆ కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బుధవారం కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. విజయానికి తోడ్పాటు అందించిన అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్‌తో కలిసి విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్‌లో గుండవేని అశ్విత 467, కొడుపాక ప్రహర్షిత 467, జక్కుల ధమాన్ 467, రాచర్ల హాసిక 466, గుడి వంశీప్రియ 466, కందకట్ల సుకన్య 465, బూర్ల వర్షిణి 464, డంపేటి శ్రీనిహా 464, మర్రి హేమంత్‌కుమార్ 464, కొత్తపల్లి వర్షిణి 463, లింగాల మనస్విని 463, శామంతుల శ్రీనిధి 462, అమరగొండ రిషిత 462, బైరి శ్రీహర్షిత్ 462, ముత్తుజు నాయిని 460 మార్కులు సాధించారు. బైపీసీలో సాగుష్త మహావీర్ 436, బండి రేణుక 436, గండ్ర షణ్ముఖశ్రీ 436, సోఫియా తబుస్సుమ్ 435, భూక్యా హశ్విక 433, బొమ్మ రిషిత 433, బొమ్మకంటి నిహారిక 432 మార్కులు సాధించారు.



అభినందన కార్యక్రమంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

మెరిసిన సువిధ్య విద్యార్థులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో సువిధ్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో మెరిశారు. ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచిమార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు ఎ.జితేందర్‌రెడ్డి, ఎస్.వెంకట్‌రెడ్డితో పాటు అధ్యాపక బృందం అభినందించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో పి.శృతి 987 మార్కులు సాధించగా, కె.హారిణి 985 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో పి.దేవిశ్రీ 465, ఎం.సిరిచందన 465, ఎస్.తేజియా బ్లెస్సీ 645, రోషిణి 462 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ సెకండ్ ఇయర్‌లో పి. నిఖిల 976, బి.అమూల్య 973, ఫస్ట్ఇయర్‌లో తాంజియా యాస్మీన్ 423 మార్కులు సాధించారు.



పి.శృతి



కె.హారిణి

ఆల్ఫోర్స్ కళాశాల హవా

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో టి.శృతి 468, సీహెచ్. శ్రీహిత 468, ఎ.శశిప్రీతం 468, కె.రుత్విక్ 468, కె.స్నిజల్ 468, యం.శ్రీవర్ష 468, ప్రియామృతి 468, కె.వర్షిణి, ప్రసన్న, రుత్విక, లక్ష్మీప్రసన్న, అభిలాష్‌లకు 468 మార్కులు రాగా 65 మంది 467, 117 మంది 466 మార్కులు సాధించారు. బైపీసీలో బి.నీలిమ 438 మార్కులు, 8 మంది 437, 25 మంది 436 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో కె.కార్తిక్‌బాబు, టి.సాహిత్య 993 మార్కులు సాధించగా మరో 10 మంది 990 మార్కులకు పైగా, 20 మంది 990 మార్కులు సాధించారు. బైపీసీలో నిఖిల్, అమిత, శ్రీనిధిలు 990 మార్కులు సాధించారు.

రామప్ప కళాశాల విజయకేతనం



వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రామప్ప జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ బైపీసీలో జి. సాత్విక 435, ఎం. మనోజ్ఞ 429, ఎ.మిన్ను 429, ఎంపీసీలో బి.అక్షరశ్రీ 463, బి.స్నేహ 460 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో బి.రిషిక 985 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కరుణాకర్‌గౌడ్, తేజస్వీ, రామప్ప అకాడమీ చైర్మన్ చంద్రమోహన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

కృష్ణవేణి ప్రభంజనం

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇంటర్‌ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వీ హాసిని - 992/1000 వైష్ణవి - 992, నాగ చైతన్య 988, చాతుర్య 986 చందాన ప్రియ - 986, షణ్ముఖ నంద ఆదిత్య 986, శామ్ శ్రీనీర్ 984 రామ్ తేజ - 984, సంతోష్ కుమార్ 984 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 1000 మార్కులకు సాయి కిరణ్ 989, సాద్విక్ 988, పూజిత 987, అయేషా తారనుమ్ 987, హరిప్రియ 983, జీషిత దేవి - 982, ఉమా శ్రీ - 981 మార్కులు సాధించా రు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు కే హాసిని 468 వివేక్ 467, వార్షిత 467, భరత్ 467, 466, సాదించిన విద్యార్థులు తరుణ్, యశస్వీ, సంతోష్ రెడ్డి - రేవంత్ సాయి సంజన నిఖిల్, స్ఫూర్తిలు 466 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను జ్యోత్స్న 438, 438 సిరి, 438, మహాలక్ష్మి 437, క్షీరజ, కె నవ్య, ఎ రోహిత్‌లు 436, స్వపరిక 434 సాధించి కళాశాల ప్రతిష్టను ఇనుమడించారని తెలిపారు.




విద్యార్థులను అబినందిస్తున్న కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకట్వేరరావు

కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమష్టి కృషితోనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఏలూరి వంశీ కృష్ణ, నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలలో జరిగిన విజయోత్సవ వేడుకలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదు

గూడూరు, ఏప్రిల్ 24 : వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదని మహబూబాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అంబరీష అన్నారు. అయోధ్యపురం పీహెచ్‌సీ పరిధిలోని మర్రిమిట్ట, భూపతిపేట సబ్‌సెంటర్లలో బుధవారం వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ పట్ల పిల్లల తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ యొక్క ఆవిష్కృతాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, శ్రీనివాస్, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.



WANTED TEACHERS

★ Wanted Teachers to teach Pre Primary, Primary, High School All Subjects & Wardens (M/F). New Vision High School, Laknepally, Wgl. Cell : 9550633624, 9849464761.

AJW-188069

వెంటనే కావలెను

★ మహబూబాబాద్, వరంగల్ నందు గల ShowRooms నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను మరియు ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. జీతం : 10,000/- to 15,000/- ESI, EPF. Cont : 6309922608, 9848022608

AJW-0375

WANTED

★ Wanted Sales Man, భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి లైన్ సేల్స్‌మెన్స్ కావలెను. Phone Call Timings 11 am to 6 pm. Cell : 9396991649

AJW-188068

వాచ్‌మెన్ కావలెను

★ గోపాల్‌పూర్, హనుమకొండ లోని అపార్ట్‌మెంట్‌కు భార్య భర్తలు వాచ్‌మెన్ కావలెను. రూమ్ వసతి కలదు. పూర్తి వివరాలకు సంప్రదించండి: 9550107595

AJW-159683

TUITIONS

★ Tuitions for Regular / Backlog Students for Intermediate, B.Tech Students for all Branch Students. 100% Pass assistant couse. Kaleshwari Institute of Maths & Science, WGL. Cell : 9032857572, 8186050481

AJW-188071

HOME TUITIONS

★ Maths లో Fail లా? Inter 1st & 2nd Year only Two Weeks లో Pass అయ్యే విధంగా Maths లో Poor లా? Basics తో సహా నేర్పించబడును. సంప్రదించండి: 8106805777, 7989078274

AJW-5874

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

జీపీ వాహనాలకు నిర్వహణ భారం

కిస్తీలు చెల్లించేందుకు కార్యదర్శుల సతమతం

▸▸ నిధులు లేక కొన్ని నెలలుగా పెండింగ్ ▸▸ సీజ్ చేస్తామని బ్యాంకు అధికారుల ఒత్తిడి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 24: గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ఆటో ట్రాలీల నిర్వహణ భారంగా మారింది. వాటి నెలవారి కిస్తీలు చెల్లించేందుకు కార్యదర్శులు సతమతమవుతున్నారు. డబ్బులు లేక నానాయాతన పడుతున్నారు.

కొత్త చట్టం మేరకు..

1994లో తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో బాధ్యతలు, విధులు సరిగ్గా లేవని, అసంపూర్తిగా ఉందని దానిని గత ప్రభుత్వం రద్దు చేసి 2018లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. కొత్త చట్టంలో 'మన ఊరు- మన ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామ పంచాయతీలో నర్సరీ ఏర్పాటు, మొక్కల పరిరక్షణ, డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. తడి, పొడి చెత్తను ఇంటింటి నుంచి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లు, ఆటోట్రాలీలను గ్రామ పంచాయతీలకు వచ్చే గ్రాంటులో నుంచి సమకూర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. సరిపడా గ్రాంటు లేని గ్రామ పంచాయతీలు వాయిదాల పద్ధతిలో చెల్లించేవిధంగా వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

రెగ్యులర్ డ్రైవర్లు లేరు..

వాహనాల కొనుగోలుకు ఉత్తర్వులు ఇచ్చారు కానీ.. డ్రైవర్ల నియామకంపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో మల్టీపర్పస్ వర్కర్స్‌లోనే ఎవరో ఒకరు వాహనాలను డ్రైవింగ్ చేస్తూ నెట్టుకొస్తున్నారు. దీంతో అర్హతలు లేని డ్రైవర్లతో కార్యదర్శులకు తిప్పలు తప్పడం లేదు. డ్రైవింగ్ నైపుణ్యత లేని వారితో వాహనాలు మరమ్మతులకు గురికావడమో కాకుండా ప్రమాదాలకు గురై పోలీసు కేసుల వరకు వెళ్లిన సందర్భాలున్నాయి. ఈ క్రమంలో కార్యదర్శులను బాధ్యులు చేస్తూ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. ఉన్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలనుకుంటే మల్టీపర్పస్ వర్కర్స్‌లో కావాల్సిన విద్యార్హతలు లేవు. విధి లేక లైసెన్స్ లేని వారితోనే వాహనాలను నడిపిస్తూ చెత్త సేకరణ చేస్తున్నారు. దీనివల్ల వాహనం తొందర్లోనే మరమ్మతులకు గురికావాల్సి వస్తోంది.

డీజిల్ భారం

స్టేట్ ఫైనాన్స్ నిధులు కట్‌చేయడంతో ప్రతీ అవసరానికి గ్రామంలో పన్నుల రూపంలో వచ్చే డబ్బులతో పాటు సెంట్రల్ ఫైనాన్స్ ద్వారా వచ్చే నిధులే శరణ్య మయ్యాయి. ఆ నిధులు గ్రామపంచాయతీలోని కరెంట్ బిల్లు, మోటర్ రిపేర్ బిల్లు, మల్టీపర్పస్ వర్కర్ల వేత నాలకే సరిగ్గా సరిపోవడం లేదు. పైగా నెలకొకసారి వచ్చే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు ఇప్పుడు మూణ్నెళ్లకో సారి విడుదుల చేస్తున్నారు. దీంతో చెత్త సేకరణ కోసం తిరిగే వాహనాల్లో డీజిల్ పోయాలంటే అదనపు భార మవుతోందని కార్యదర్శులు పేర్కొంటున్నారు. దీంతో రెండు మూడు రోజులకోసారి వాహనాలను బయటికి తీస్తుండటంతో ఇళ్లలలో చెత్త పేరుకుపోతోంది. మేజర్ గ్రామ పంచాయతీల్లో రెండు.. అంతకన్నా ఎక్కువ ట్రాక్టర్లు ఉంటేనే చెత్త సేకరణ సాధ్యమవుతుంది. అలాంటి గ్రామ పంచాయతీలో సైతం ఒక్క ట్రాక్టరే ఉండటంతో రెండు మూడు రోజులకోసారి చెత్త సేకరణ జరుగుతోంది.

కొన్ని నెలలుగా పెండింగ్

2019 సంవత్సరంలో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు కొనుగోలు చేశారు. వాహనానికి అయ్యే ఖర్చులో 20శాతం చెల్లించి, మిగతా డబ్బులు ప్రతీ నెలా వాయిదాల పద్ధతిలో చెల్లించేలా సర్పంచ్, కార్యదర్శులు ఒప్పందం చేసుకొని వాహనాలను దిగుమతి చేసుకున్నారు. ట్రాక్టర్‌కు నెలకు సుమారు రూ.15,000, ఆటో ట్రాలీకి సుమారు రూ.6000 కిస్తీ చెల్లించేలా ఐదేళ్లకాలం వ్యవధికి అంగీకారం కుదుర్చుకున్నారు. అప్పటి నుంచి సవ్యంగానే చెల్లించుకుంటూ వస్తున్నా కొన్ని నెలలుగా వాయిదాలు చెల్లించడానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సెంట్రల్ ఫైనాన్స్‌తో పాటు స్టేట్ ఫైనాన్స్ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో సులువుగా చెల్లించగా, ప్రస్తుతం స్టేట్ ఫైనాన్స్ నిధులు కట్ కావడం, నెలకొకసారి వచ్చే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు మూడు నెలలకోసారి రావడం, గ్రామ పంచాయతీల్లో ఖర్చులు పెరగడంతో కిస్తీలు చెల్లించడం తలకు మించిన భారమైంది. పైగా వాహనాల నిర్వహణకు నెలకు సుమారు రూ.15,000 వరకు ఖర్చు కావడం కిస్తీ చెల్లించడం అదనం భారమవుతోంది. దీంతో వాహనాలను సీజ్‌చేస్తామని బ్యాంకు అధికారులు కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు.



వాహనాలు

హనుమకొండ జిల్లాలో మేజర్, మైనరు కలిపి 208 గ్రామ పంచాయతీలున్నాయి. 1000 జనాభా దాటిన ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, వెయ్యిలోపు ఉన్న పంచాయతీకి ఆటో ట్రాలీ తీసుకోవాలని నిర్ణయించారు. ఈ లెక్కన జిల్లాలో 130 ట్రాక్టర్లు, 78 ఆటో ట్రాలీలు తీసుకున్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

▸▸ బస్సును ఢీకొట్టిన బైక్

▸▸ నలుగురు యువకుల మృతి

▸▸ ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం

▸▸ వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 24 : బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా వున్నాయి. పగడాల ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేటు బస్సు వర్ధన్నపేట నుంచి వరంగల్ వైపు వెళ్తోంది. వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు ద్విచక్ర వాహనంపై నలుగురు యువకులు వస్తున్నారు. ఈ క్రమంలో ఇల్లంద గ్రామ శివారులోని ఆకేరు వాగు బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. దీంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కన్నుమూశాడు. మృతుల్లో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక సిద్దు(18), పొన్నాల రనిల్‌కుమార్(19), కాశిమర్ల వరుణ్‌తేజ్(18) కాగా, మరొకరు వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేష్(18)లుగా పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సూర్యప్రకాష్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.



మృతి చెందిన మల్లెపాక సిద్ధు



కాశిమర్ల వరుణ్ తేజ



మృతి చెందిన పొన్నం గణేష్



పొన్నాల రనిల్ కుమార్

పెద్దపల్లిలో ఆరో రోజు 12 నామినేషన్లు దాఖలు

పెద్దపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి బుధవారం 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి గొమాసే శ్రీనివాస్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఇరుగురాల భాగ్యలక్ష్మి, యువతరం పార్టీ నుంచి చిలుక ఆనంద్, స్వతంత్ర అభ్యర్థులుగా రాచర్ల రాజేశం, నీరటి శంకర్, నూకల నవీన్, దుర్గం రాజ్ కుమార్, కుర్మ మహేందర్, మోటం రవీందర్, బూడిద తిరుపతి, కాశి సతీష్ కుమార్, చందనగిరి శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు 41 మంది అభ్యర్థులు 55 సెట్లలో నామినేషన్లు దాఖలు చేశారు.

అంతరాయాలు లేని
విద్యుత్ సరఫరా లక్ష్యం
- సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 24: విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్‌డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆపరేషన్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జేఎల్‌ఎం, ఏఎల్ఎం, లైన్‌మెన్, లైన్‌ఇన్‌స్పెక్టర్, సీనియర్ లైన్‌మెన్, ఫోర్‌మెన్‌లకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ ఒక్కరు ముందుండాలని తెలిపారు. బాధ్యతతో పనిచేస్తూ వినియోగ దారులతో మర్యాదగా మాట్లాడుతూ మంచి పేరు తీసుకురావాలన్నారు. విధినిర్వాహణలో భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే పునరుద్ధరణ చర్యలు త్వరగా చేపట్టాలన్నారు. సబ్‌స్టేషన్‌లు, విద్యుత్‌లైన్ల మరమ్మతు పనుల నిమిత్తం ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బికంసింగ్, ఎస్ఈ మల్హార్‌నాయక్, డీఈ నాగరాజు, ఏడీలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు సుధాకర్ కుటుంబానికి అండగా ఉంటాం
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



సుధాకర్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జీఎస్సార్

చిట్యాల, ఏప్రిల్ 24: ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేడ్, బస్తర్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు సుధాకర్ అలియాస్ శంకర్ కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి బుధవారం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగె గ్రామంలోని సుధాకర్ నివాసానికి వెళ్లిన ఆమె సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత సుధాకర్ చిత్రం పటం వద్ద పూలు వేసి నివాళులర్పించి.. ఆతడి తల్లి, వృద్ధురాలైన రాజపోచమ్మను ఓదార్చి, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మంత్రి టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, ఉమామహేశ్వర్, సంపత్, తడుక కుమార్ ఉన్నారు.

ఆగని వేట

- వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణుల విలవిల
- అడవిలోకెళ్లేవారికి తప్పని ముప్పు
- ప్రశ్నార్థకమవుతున్న అడవి జంతువుల మనుగడ

వైర్లు స్వాధీనం చేసుకున్న ఫారెస్టు అధికారులు (ఫైల్)



ఉచ్చుకు ఉపయోగించే వైర్లు (ఫైల్)



మహదేవపూర్, ఏప్రిల్ 24 : అడవి అంటే పచ్చని చెట్లు.. పారేటి వాగులు.. వంకలు.. పక్షుల కిలకిలరావాలు.. వన్యప్రాణుల గెంతులాటలు ఇది పాత మాట.. ప్రస్తుతం ఎండిన నీటి వనరులు.. విద్యుదాఘాతాలు.. అగ్నిప్రమాదాలతో అటవీ ప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. వాటి రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు అమలుకు నోచుకోకపోవడంతో జీవ వైవిధ్యానికి ఎసరు వస్తోంది. దీనికి తోడు వేటగాళ్ల ఉచ్చులతో అరుదైన వన్యప్రాణుల ఆనవాళ్ల కనపడకుండా పోతున్నాయి. పశువుల కాపరులు, ఇటీవల కానిస్టేబుల్ సైతం బలైనా వేట నియంత్రణకు రాకపోవడం గమనార్హం.

విద్యుత్ తీగలు, ఉచ్చులతో వేట

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహదేవపూర్ అటవీ డివిజన్ పరిధిలో యధేచ్ఛగా వేట కొనసాగుతోంది. మండలంలోని మహదేవపూర్, బొమ్మాపూర్, ఎలికేశ్వరం, మద్దులపల్లి, అన్నారం, కాళేశ్వరం, పలుగులతో పాటు పలు ప్రాంతాల్లో గుట్టుగా ఉచ్చులు బిగిస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. వేసవికాలం కావడంతో దాహార్తి తీర్చుకోవడానికి జంతువులు అడవి దాటి వస్తుండడంతో వేటాడేస్తున్నారు. అడవుల్లో నీటి వనరులు ఎండిపోవడంతో వాగులు, వంకలు, ఒర్రెలు, గ్రామాల శివారు, వ్యవసాయ ప్రాంతాల్లో నీటి వసతి ఉన్న ప్రదేశాలకు దాహం కోసం రాగా వేటగాళ్లు నిఘా పెట్టి వదిస్తున్నారు. ద్విచక్ర వాహనాలకు సంబంధించిన తీగలను, బైండింగ్ వైర్లను ఉచ్చులుగా బిగించి విద్యుత్ తీగకు అమర్చి కిలోమీటర్ల మేర ఉచ్చులు ఏర్పాటు చేస్తున్నారు. నీటి వసతి ఉన్న ప్రదేశాలలో పెద్ద లైట్లు వేసి కత్తులు, బడిసెలు, పలు ఆయుధాలతో జంతువులను చంపుతున్నారు. స్థానికంగా కొంత మంది అక్రమార్కులు వన్యప్రాణుల మాంసాన్ని పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. ఈ ప్రాంతంలో సైతం వన్యప్రాణుల మాంసాన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. రెట్టింపు ధర పలకడంతో పట్టణాలకు రహస్యంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పలు ప్రాంతాలలో వేట జరుగుతున్న సమాచారం అటవీ శాఖ అధికారులకు ఉన్నప్పటికీ చూసి చూడనటట్లు వ్యవహరిస్తున్నరని ఆరోపణలున్నాయి.

వేటగాళ్ల ఉచ్చులకు కానిస్టేబుల్ బలి

ఫిబ్రవరి 11న సీఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డ బ్యారేజీ, లక్ష్మీ బ్యారేజీ సందర్శనకు వచ్చిన నేపథ్యంలో ముందస్తుగా గ్రేహౌండ్, స్పెషల్ పార్టీ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కూంబింగ్ చేపట్టారు.. ఈ క్రమంలో కాటారం- నర్సుపల్లి అడవిలో వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన ఉచ్చులకు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండో అడే ప్రవీణ్ చిక్కుకుని మృత్యువాత పడిన విషయం తెలిసిందే. దీంతో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు సమన్వయంతో పదిరోజుల పాటు ముమ్మర తనిఖీలు చేపట్టి పెద్ద ఎత్తున ఉచ్చులు, వైర్లు, నీలిమందులను స్వాధీనం చేసుకున్నారు.. మహదేవపూర్ అటవీ డివిజన్ ప్రాంతంలో వేట జరుగుతున్న ప్రదేశాలలో, ప్రాంతాల్లో పోలీసులు, అటవీ శాఖ అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరముంది. కానిస్టేబుల్ మృతి జరిగిన సమయాలలో కొద్దిరోజులు తనిఖీలు చేసిన పోలీసులు, అటవీశా ఖ అధికారులు కొంత ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారనే అపవాదు ఉన్నారు. అధికారులు నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం ఉంది. వేటగాళ్ల కదలికలపై కన్నేసి ఉంచి, ఉక్కుపాదం మోపాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ ప్రాంతంలో వన్యప్రాణుల వేట పై నియంత్రణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిరంతర నిఘా : ఎఫ్‌డీవో వజ్రారెడ్డి

వేసవి కాలంలో అటవీ ప్రాంతాల్లో నీటి నిల్వలు తగ్గుతుండడంతో వేటగాళ్ల ఉచ్చులు బిగిస్తున్నారు. నిరంతరం నిఘా పెట్టి ఉచ్చులను స్వాధీనం చేసుకుంటున్నాం. వన్యప్రాణులకు అవసరమైన నీటిని నింపుతున్నాం. వన్యప్రాణుల వేట చేయవద్దని నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఎవరైనా వన్యప్రాణుల వేట చేస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.



ఉచ్చులో చిక్కుకుని మృతి చెందిన కమాండో ప్రవీణ్ (ఫైల్)



ట్యాంకులో నీటిని నింపుతున్న దృశ్యం (ఫైల్)

ఇంటర్ ఫలితాల్లో ములుగు స్టేట్ ఫస్ట్

- 82.95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత
- వరుసగా రెండోసారి రికార్డు
- ప్రథమ సంవత్సరంలో తృతీయ స్థానం
- మొత్తంగా బాలికలదే పైచేయి



ధరణి
ఫస్టియర్ జిల్లా టాపర్



దుర్గాభవాని
సెకండియర్ టాపర్

ములుగు, ఏప్రిల్ 24: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రస్థాయిలో రికార్డు నెలకొల్పింది. వరుసగా రెండు సంవత్సరాలు సెకండియర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక ప్రథమ సంవత్సరం ఫలితాల్ల మూడో స్థానంలో నిలిచింది. బుధవారం రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డు ఫలితాలను విడుదల చేసింది. ఈఏడాది సెకండియర్ పరీక్షలకు 1695మంది విద్యార్థులు హాజరు కాగా 1406మంది ఉత్తీర్ణులయ్యారు. 82.95శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థా యిలో ప్రథమ స్థానంలో నిలిచింది. 928మంది బాలురకు గానూ 729మంది, 767మంది బాలికలకు గానూ 677మంది ఉత్తీర్ణులయ్యారు. 1717మంది ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరుకాగా 1202 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 888మంది బాలురకు 553మంది, 829మంది బాలికలకు గానూ 649మంది పాసయ్యారు. ఇక వొకేషనల్‌లో 233మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 183మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 65మంది బాలురకు 44మంది, 168మంది బాలికలకు 139మంది పాసయ్యారు. కాగా, వొకేషనల్‌లో 82.74శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరంతోపాటు వొకేషనల్‌లో కూడా బాలికలే అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బాలురలకంటే ఎక్కువమంది ఉత్తీర్ణులయ్యారు.

వరుసగా రికార్డు

ఇంటర్ ఫలితాలలో ములుగు జిల్లా మెరుగైన స్థానాన్ని నిలబెట్టుకుంటోంది. గతేడాది సెకండియర్ ఫలితాలలో తొలి స్థానంలో నిలవగా వరుసగా రెండోసారీ అదే స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇక ఫస్టియర్ రిజల్ట్‌లో గతేడాది నాల్గో స్థానంలో నిలవగా ఈసారి ఒక స్థానం మెరుగుప రుచుకొని మూడో ప్లేస్‌లో నిలిచింది. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో ఇది సాధ్యమైంది. జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మెరుగైన స్థానం దక్కడం పట్ల కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ హర్షం వ్యక్తంచేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, కృషిచేసిన అధ్యాపకులు, అధికారులను అభినందించారు.

అత్యధిక మార్కులతో సత్తాచాటిన విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా ఆయా విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు పొంది ప్రతిభ కనబర్చారు. ఫస్టియర్ ఎంపీసీలో వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి డెక్క ధరణి 464మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. బీపీసీ సెకండియర్‌లో వెంకటాపూర్ కేజీబీవీ విద్యార్థి టి.దుర్గాభవాని 969మార్కులు సాధించింది. తొమ్మిది కస్తూర్బా బాలికల విద్యాలయాలలో కలిపి 87శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ సెకండియర్‌లో వాజేడు కేజీబీవీ జె.నాగజ్యోతి 979మార్కులు సాధించింది.

భూపాలపల్లిలో బాలికలదే హవా..



జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన ఉడుత అజయ్



జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచిన ఆసియా

- 69.89 శాతం ఉత్తీర్ణత
- రాష్ట్ర స్థాయిలో జిల్లా 8వ ర్యాంకు
- గతంతో పోలిస్తే ఫలితాలు మెరుగు

భూపాలపల్లిటౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియెట్ ఫలితాలలో బాలికలదే పైచేయిగా నిలిచింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో జిల్లాకు 8వ ర్యాంకు వచ్చింది. జిల్లా వ్యాప్తంగా 69.89శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతంతో పోలిస్తే ఈసారి మెరుగైన ఫలితాలు వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 1415మంది జనరల్ విద్యార్థులు ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరు కాగా 989 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలికలు 602 మంది ఉండగా బాలురు 387 మంది ఉన్నారు. అలాగే వొకేషనల్ గ్రూపులో 219 మంది విద్యార్థులు ఉండగా 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 148 మంది బాలికలు ఉండగా బాలురు కేవలం 9మంది ఉన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 1457 మంది ఉండగా 854 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 530 మంది బాలికలు, 324 మంది బాలురు ఉన్నారు. వొకేషనల్ గ్రూపులో 255 మంది ఉండగా 146 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 141 మంది బాలికలు అయిదుగురు బాలురు ఉన్నారు. గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో జిల్లా 63శాతం ఉత్తీర్ణత సాధించగా ఈసారి 69.89 శాతం సాధించింది. కాగా ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాలలో మొత్తంగా బాలికలదే పైచేయిగా నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో భూపాలపల్లి జిల్లాకు 8వ స్థానం దక్కగా మొదటి సంవత్సరం ఫలితాలలో 11వ స్థానంలో జిల్లా నిలిచింది. చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఉడుత అజయ్(ఎంపీసీ) విద్యార్థి 978 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే మహదేవపూర్ ప్రభుత్వ కళాశాలకు చెందిన ఆసియా(ఎంపీసీ) 911 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే మొదటి సంవత్సరంలో చిట్యాల ప్రభుత్వ కళాశాలకు చెందిన జి. మాధురి కి ఎంపీసీ గ్రూపులో 463 మార్కులు వచ్చాయి. అలాగే తాడిచర్లకు చెందిన చాందిని(ఎంపీసీ) 438 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

ఫెయిలయ్యామని..
ప్రాణం తీసుకున్నారు

మానుకోట జిల్లాలో ఇద్దరు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్య

ఉరేసుకుని ఒకరు, బావిలో దూకి మరొకరు బలవన్మరణం

చిల్కోడు, రెడ్యాల గ్రామాల్లో విషాదం



భార్గవి (ఫైల్)



అశ్విని (ఫైల్)

డోర్నకల్ / మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : ఇంటర్‌లో ఫెయిలయ్యామని మనస్తాపానికి గురైన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు మహబూబాబాద్ జిల్లాలో బుధవారం జరిగాయి. ఈ రెండు వేర్వేరు ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలముకోగా.. కుటుంబసభ్యులు, వారి స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలివీ.. డోర్నకల్ మండలంలోని చిల్కోడు గ్రామానికి చెందిన చిప్ప గణేష్, స్వాతి దంపతుల కుమార్తె భార్గవి (17) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్

మిగతా 10వ పేజీలో...

త్వరలోనే మామునూరుకు విమాన సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

- వరంగల్‌లో కాషాయ జెండా ఎగురవేస్తాం..
- బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేష్
- తొలిసెట్ నామినేషన్ దాఖలు

మిల్స్‌కాలనీ(వరంగల్), ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నెలరోజుల్లోనే వరంగల్ విమానాశ్రయం నుంచి విమానాలు ఎగురుతాయని భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థి అరూరి రమేష్ పేర్కొన్నారు. బుధవారం తన తొలిసెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అనంతరం ఆయన వరంగల్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతేడాది జూలై 8న వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో కాలుపెట్టిన నాటి నుంచి మోదీ వరంగల్‌లో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. వరంగల్‌కు కేంద్రంలో ఇప్పటి వరకు సరైన ప్రాతినిధ్యం లేదని, తనకు ఓటేస్తే వరంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా ఓటేసి ఆశీర్వదించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి బీజేపీ టికెట్ కేటాయించిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. వరంగల్ లోక్‌సభ సీటుపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోని సర్వేలన్నీ బీజేపీ గెలుపునే సూచిస్తున్నాయని, దేశంలో మోదీ హవా నడుస్తోందన్నారు. రాష్ట్రంలోని లోక్‌సభ సీట్లన్నీ బీజేపీవేననే ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి వరంగల్‌ను కేంద్రం నిధులతో సమగ్రాభివృద్ధి చేస్తానన్నారు. వరంగల్‌కు స్మార్ట్ సిటీ, అమృత్ తదితర పథకాలు బీజేపీనే ఇచ్చిందన్నారు. ఇక గురువారం తాను దాఖలు చేయనున్న రెండోసెట్ నామినేషన్‌కు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్, రావు పద్మ, నిశిధర్‌రెడ్డి, నాయకులు కాశీప్రసాద్ పాల్గొన్నారు.

నేడు రెండో సెట్ నామినేషన్ దాఖలు

అరూరి రమేష్ గురువారం మరో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం వరంగల్‌లో భారీ ర్యాలీ నిర్వహించనుండగా కార్యక్రమానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ హాజరు కానున్నారు. భారీ ర్యాలీ అనంతరం పుష్కర్ సింగ్ సమక్షంలో రెండో నామినేషన్ సెట్‌ను రిటర్నింగ్ అధికారికి అందించనున్నారు.

మోదీ చరిష్మాతో బీజేపీ వైపు నాయకుల చూపు

హనుమకొండ టౌన్: మోదీ చరిష్మాతో ఇతర పార్టీల నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని, వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. బుధవారం హంటర్‌రోడ్డులోని వరంగల్ బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు, కాజీపేట మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి బీజేపీ పార్టీలో చేరారు. లోక్‌సభ అభ్యర్థి అరూరి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. దేశాన్ని సుభిక్షంగా ఉంచుతూ, సుస్థిర పాలన చేస్తున్న మోదీ మూడోసారి ప్రధానిగా గెలవాలంటే వరంగల్ లోక్‌సభ పరిధిలోని ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని అభ్యర్థించారు. మోదీ బృందంలో తనకు స్థానం కల్పిస్తే వరంగల్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. మార్తినేని ధర్మారావు, హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు పద్మ, రవికుమార్, కేశవరెడ్డి, కార్పొరేటర్లు అనిత, అభినవ్ భాస్కర్ పాల్గొన్నారు.

మేడారంలో భక్తుల సందడి



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

మేడారం, ఏప్రిల్ 24 : తాడ్వాయి మండలం మేడారంలో బుధవారం సమ్మక్క సారలమ్మల భక్తుల సందడి అధికంగా నెలకొంది. అమ్మవార్లకు ప్రత్యేక రోజు కావడంతో భక్తులు ముడుపులు, మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 10వేలకు పైగా భక్తులు తరలివచ్చి తల్లులకు పూలు పండ్లు పసుపు కుంకుమ, చీరె సారెలు, కొబ్బరికాయలు నిలువెత్తు బంగార తో పాటుగా యాట మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారం అడవి ప్రాంతంలో చెట్ల కింద స్వేద తీరి వంటలు చేసుకున్నారు. అనంతరం బంధు మిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు. మేడారం పరిసరాల్లో రోజంతా ఉండి తల్లులను తలుకుంటు ప్రత్యేక అనుభూతి పొందామని భక్తులు తెలుపుతున్నారు. 10వేలకు పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. కాగా మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం పరిసరాల్లో అంబలి అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. గిరిజనుల ఆహారంలో భాగం అయిన అంబలి మేడారంలోని వనదేవతల గద్దెల వద్ద పలువురు గిరిజన వ్యాపారులు అమ్మకాలకు ఉంచారు.

ఇంటర్మీడియట్ అధికారులకు కలెక్టర్ అభినందన

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ములుగు జిల్లాను ప్రథమస్థానంలో నిలిపిన ఇంటర్మీడియట్ శాఖ అధికారులు, అధ్యాపకులను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి.శ్రీజలు అభినందించారు. కలెక్టరేట్ చాంబర్‌లో బుధవారం ఇంటర్మీడియట్ జిల్లా అధికారి పి.వెంకటేశ్వర్లు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సెకండియర్‌లో తెలంగాణ రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమస్థానంలో, ఫస్టియర్‌లో మూడో స్థానంలో నిలవడం సంతోషకరమని కలెక్టర్ అన్నారు.

మోదీని విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 24: ప్రధాని నరేంద్రమోదీని విమర్శించే స్థాయి సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మడికొండ సభలో పరిపక్వత లేని భాషతో మాట్లాడాడని మండిపడ్డారు. మోసాల పునాదులపై రేవంత్ సీఎం అయ్యాడని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలుచేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ పార్టీ వరంగల్‌ను అభివృద్ధి చేసింది మోదీ అనే విషయం మరువద్దన్నారు. ఎంఐఎం పార్టీకి తలొగ్గి బీజేపీపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మతం పేరుతో మైనారిటీల ఓట్లడిగే పార్టీ కాంగ్రెస్ అనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి చెప్పే అబద్ధాలు విని మరో సారి మోసపోవడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. జైలు, బెయిల్ మీద బతుకుతున్న పార్టీ కాం గ్రెస్ అని ఎద్దేవా చేశారు. కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి కావ డం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు.

కోలాహలంగా రాష్ట్రస్థాయి
హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్



మాట్లాడుతున్న కేయూ వీసీ తాటికొండ రమేశ్

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 24: తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని (జేఎన్‌ఎస్) హ్యాండ్‌బాల్ కోర్టులో బుధవారం రాష్ట్రస్థాయి టాలెంట్‌హంట్ హ్యాండ్‌బాల్ పోటీలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కేయూ వైస్‌చాన్స్‌లర్ తాటికొండ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయిలో రాణించి జిల్లా ఖ్యాతిని నిలపాలన్నారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ మాట్లాడుతూ.. అండర్ -15 బాలుర విభాగంలో నిర్వహిస్తున్న పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వెల్లడించారు. ఈ క్రీడాపోటీలు మూడురోజులపాటు లీగ్ కమ్ నాకౌంట్ పద్ధతిన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హనుమకొండ డీవైఎస్‌వో అశోక్‌కుమార్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బైరబోయిన కైలాష్‌యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు తోట శ్యామ్, సదానందం, ప్రవీణ్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి కేయూ ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 24: కాకతీయ యూనివర్సిటీ రెగ్యులర్ ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 30 నుంచి నిర్వహిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీ రామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 30, మే 2, 4, 6వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. రెగ్యులర్, ఇంప్రూమెంట్, ఎక్స్ అభ్యర్థులందరూ పరీక్షలకు హాజరుకావాలని పేర్కొన్నారు. కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇతర వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.



























మడికొండలోని జన జాతర సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



వరంగల్‌కు వన్నె తెస్తా..

● అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి ● వరంగల్‌పై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
● కాంగ్రెస్ జనజాతర సభకు భారీగా జనం హాజరు

హనుమకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో సర్వతోముఖంగా అభివృద్ధి చేయడం ద్వారా వరంగల్‌కు వన్నె తెస్తానని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అంతర్జాతీయ నగరంగా.. రెండో రాజధానిగా తీర్చుదిద్దుతానని ప్రకటించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ప్రాజెక్టులన్నిటినీ సత్వరం పూర్తిచేస్తానని వాగ్దానం చేశారు. బుధవారం వరంగల్ లోకసభ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మడికొండలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో పాల్గొన్న ఆయన వరంగల్‌పై వరాల జల్లు కురిపించారు. వరంగల్ ఒక విశిష్టమైన నగరమని, చారిత్రకంగా సుప్రసిద్ధమన్నారు. వరంగల్ అనగానే దేశానికి తలమానికంగా నిలిచిన పీవీ, ప్రజాకవి కాళోజీ, తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్, కాకతీయుల రాజులు గుర్తుకు వస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పది కొండు అసెంబ్లీ స్థానాల్లో విజయం కట్టబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన వరంగల్‌కు ఎంత చేసినా తక్కువేనన్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వరంగల్ ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు సీనియర్ నేత కడియం శ్రీహరి అనుభవాన్ని ఉపయోగించుకొని పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానని అన్నారు. ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వరంగల్‌లో ఐటీ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. వరంగల్ నుంచి రామగుండం వరకు భారీ ఇండస్ట్రియల్ కారిడార్‌ను తీసుకువస్తానని కూడా సీఎం హామీ ఇచ్చారు. పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న వరంగల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో టెక్స్‌టైల్ పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ నగరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక మురికి కూపంలా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఏ చిన్న వర్షం వచ్చినా సముద్రంలా మారుతున్న ఈ నగరంలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని అన్నారు. నగర ప్రజలను సుదీర్ఘకాలంగా వేదిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, రవాణాపరంగా అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఔటర్‌రింగ్ రోడ్డును అభివృద్ధి చేస్తానన్నారు. కేసీఆర్ అసంబద్ధ పాలన వల్ల వరంగల్‌లో చెత్త సమస్య పెనుభూతంగా మారిందని, దీని శాశ్వత పరిష్కారానికి చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ఒక ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని రేవంత్‌రెడ్డి చెప్పారు. పురపాలన శాఖ తన వద్దే ఉన్నందువల్ల వరంగల్ మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అభివృద్ధిపరంగా కాకతీయ విశ్వవిద్యాలయం పూర్తిగా వెనుబడి పోయిందని విచారం వ్యక్తం చేశారు. కేయూ పరిపాలనను గాడిలో పెట్టేందుకు త్వరలో కొత్త వీసీని నియమించనున్నట్టు తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యాప్రమాణాలను పెంచేందుకు అధ్యాపక ఖాళీలను వెంటనే భర్తీ చేయనున్నట్టు ప్రకటించారు. విద్యాశాఖ కూడా ప్రస్తుతం తన దగ్గరే ఉన్నందువల్ల విద్యావేత్తలు, మేధావులతో చర్చి కేయూ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. వైద్య రంగంలో కూడా వరంగల్ వెనుబడిందని, ప్రభుత్వ ఆస్పత్రులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయానని సీఎం అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంతానికే మెడికల్ హబ్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

సీతక్క, సురేఖలను గెలిపించడంవల్ల వారు మంత్రులయ్యారని, అలాగే వరంగల్ లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్తే పార్లమెంట్‌లో రాణిస్తుందని, వరంగల్ సమస్యలను లేవెత్తడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని సీఎం అన్నారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అనకొండ అని అభివర్ణించారు. ఆయనను గెలిపిస్తే మరిన్ని భూములు కబ్జాకు గురవుతాయని హెచ్చరించారు. కనిపించిన భూములను కబ్జా చేసి ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లడగడానికి మళ్లీ మీముందుకు వస్తున్న అరూరి రమేష్‌ను బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. భూములు మింగే రమేష్ కావాలా? ప్రజాసేవే పరమావధిగా భావించే డాక్టర్ కడియం కావ్యా కావాలా? మీరే ఆలోచించుకోండి అన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కడియం శ్రీహరి తనంత తానుగా కాంగ్రెస్‌లోకి రాలేదని, రాజకీయంగా ఆయనకున్న అపార అనుభవం, నిజాయితీ, నిబద్ధతను చూసి, ఆయన ఉంటే పార్టీ గౌరవం పెరుగుతందని భావించి కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రతిపాదన చేశామని అన్నారు.

ఈ సందర్భంగా మోదీ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏనుగులు తినేవారు ఒకరైతే.. పీనుగులను తినేవారు మరొకరని, వీరిద్దరు తోడుదొంగలని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పినట్టే ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరాం, వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ, యశస్వినిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్‌రెడ్డితో పాటు గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టరు రియాజ్, వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లాహుస్సేనీ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూచన రవళి, బత్తిని శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మోజెస్ ఆనంద్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అటు విమర్శలు.. ఇటు వరాలు..

● ఆకట్టుకున్న సీఎం ప్రసంగం
● హర్షధ్వానాలతో ఘన స్వాగతం
● జనజాతరకు భారీగా జనం
● కిటకిటలాడిన సభా ప్రాంగణం
● పోలీసులు భారీ బందోబస్తు

హనుమకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగం ద్వారా ఆద్యంతం జనాన్ని ఆకట్టుకున్నారు. అటు మోదీ, కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూనే ఇటు ఓటర్లను ఆకట్టుకునే రీతిలో వరంగల్ సర్వతోముఖాభివృద్ధికి వరాల జల్లులు కురిపించారు. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్నంత సేపు జనం హర్షధ్వానాలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్‌లపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నప్పుడు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. రైతుల రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను రేవేంత్‌రెడ్డి తిప్పికొడుతూ రామప్ప, సమ్మక్క సాలరమ్మ, వేయిస్తంభాలగుడి సాక్షిగా తుఫానులు వచ్చినా, భూమిబద్దలైనా పంద్రాగస్టు లోపల రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతా అని ప్రకటించినప్పుడు జనం పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. మోదీ మత రాజకీయాలకు పాల్పడుతున్నాడని తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ.. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలని అన్నప్పుడు కూడా జనం హర్షామోదాలు తెలిపారు. మోదీ, కేసీఆర్‌లకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, ఆ తీర్పు వరంగల్ నుంచే మొదలు కావాలని రేవంత్ రెడ్డి అన్నప్పుడు కూడా ప్రజలు కేరింతలు కొట్టారు.

సీఎం తన ప్రసంగాన్ని ప్రధానంగా అభివృద్ధి పరంగా వరంగల్ వెనుకబడిపోవడంపై కేంద్రీకరించారు. అంతకుముందు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రస్తావించిన వరంగల్ సమస్యలను ప్రధానంగా ఉటంకించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్దానం చేయడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కడియం శ్రీహరిని ఆకాశానికి ఎత్తుకున్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరడాన్ని సమర్థించారు. వరంగల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను సభకు పరిచయడం ద్వారా కూడా ఆమె



వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. అంతకు ముందు మంత్రులు సీతక్క, సురేఖ ప్రసంగాలు కూడా ఆకట్టుకున్నాయి. సీతక్క ప్రసంగిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎన్నికల ప్రచారసభలో వామపక్ష పార్టీల నేతలను కూడా భాగస్వాములను చేశారు. వారిచేత కూడా మాట్లాడించారు. మడికొండలో జాతీయ రహదారిని అనుకొని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల ప్రచార సభ జనజాతరకు జనం భారీగా హాజరయ్యారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి పలువాహనాల్లో ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చారు. పార్టీపతాకాలను ధరించిన వాహనాలు సభ వైపు బారులు తీరి వెళ్లడం కనిపించింది.

సభ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఉండేందుకు నాలుగుచోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సభ ముగియగానే జనాన్ని తీసుకువచ్చిన వాహనాలన్నీ ఒక్కసారి కదలడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మండుతున్న ఎండలను సైతం లెక్క చేయక తరలివచ్చిన జనానికి ఇబ్బంది కలుగకుండా సభా ప్రాంగణం అంతా టెంట్లు వేశారు. లోపల కూలర్లను ఏర్పాటు చేశారు. సభా వేదికను విశాలంగా ఏర్పాటు చేశారు. వెనుక భారీ డిజిటల్ స్క్రీన్‌ను అమర్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించిన సమాచారాన్ని, కాంగ్రెస్ అగ్ర నేతల చిత్రాలను దీనిపై ప్రదర్శించారు. సభా వేదికను అందంగా తీర్చిదిద్దారు. సభకు మంత్రులు, శాసనసభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకులందరూ హాజరయ్యారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సభకు హాజరైన జనానికి మంచినీటిని సరఫరా చేశారు. మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సభా ప్రాంగణంలోని కుర్చీలు ఖాళీగా కనిపించినా ఆ తర్వాత పెద్ద ఎత్తున తరలిరావడంతో పూర్తిగా నిండిపోయింది. సభ సాయంత్రం 4గంటలకు ప్రారంభం కావలసి ఉండగా గంట ఆలస్యంగా మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డి సభా ప్రాంగణానికి సాయంత్రం 5.17 గంటలకు చేరుకున్నారు. సుమారు 30 నిమిషాలు మాట్లాడారు. సీఎం సభావేదికపై చేరుకొని అటూ ఇటు తిరుగుతూ చేతి ఊపడం ద్వారా ప్రజలకు అభివాదం చేశారు. అభ్యర్థి కడియం కావ్య చేతిని పైకెత్తి ప్రజలకు పరిచయడం చేశారు. ఓ కాంగ్రెస్ వీరాభిమాని తోట పవన్ రక్తంతో చిత్రించిన సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అందచేశారు.



మడికొండలోని జన జాతర సభకు హాజరైన జనం



ఎవరు ఏమన్నారంటే..

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 24 : వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మడికొండ శివారులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్న జాన జాతరసభలో మంత్రులు, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్, బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. పదేళ్లలో దొంగల పాలన, దోపిడీ పాలన జరిగిందని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ యువతకు ఉద్యోగాల పేరిట ఆశలు కల్పించి వంచించాయని ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలతోనే బరిలోకి దిగాయన్నారు. మరోసారి రెండు పార్టీలు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మోదీ మళ్లీ ప్రధానమంత్రి అయితే దేశానికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర కాంగ్రెస్ నేతల ప్రసంగాలు వారి మాటల్లోనే..

మోదీ మళ్లీ వస్తే శవాలపై జీఎస్‌టీ విధిస్తాడు..

మంత్రి సీతక్క



బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మోదీ శవాలపై కూడా జీఎస్‌టీ విధిస్తారు. జీఎస్‌టీ పేరుతో సామాన్యులపై భారం మోపాడు. దోచిన ధనాన్ని అంతా తన స్నేహితులైన కార్పొరేట్ బడా బాబులకు దోచి పెడుతున్నాడు. రిజర్వేషన్లు రద్దు చేస్తా అని బాహాటంగానే చెబుతున్నాడు. కాంగ్రెస్ హయాంలో రూ.500 ఉన్న గ్యాస్ ధర రూ.1200లకు బీజేపీ పెంచింది. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ దోపిడీ ప్రభుత్వాలే. కేంద్రంలో ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం రానుంది.

వారిని ఊచలు లెక్కపెట్టించాలి

మంత్రి కొండా సురేఖ



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి ప్రజా సొమ్మును దోచుకుతిన్నారు. వరంగల్ నగరంలో ఎక్కడచూసినా వీరి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతుల భూములను లాగేసుకున్నారు. వీరి అవినీతిని వెలికితీసి ఊచలు లెక్క పెట్టించాలి. వరంగల్ తూర్పులో 60వేల నిరుపేద ముస్లింలున్నారు. వీరిని ఆదుకోవాలి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి, అదే విధంగా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు మంజూరు చేయాలి. లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపిస్తాం.

బీఆర్ఎస్ నామరూపాలు ఉండవు

మంత్రి శ్రీధర్‌బాబు



ఐదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నామరూపాలు కూడా రాష్ట్రంలో ఉండవు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించినా ఇంకా ఆ పార్టీకి బుద్ధి రాలేదు. మాజీ మంత్రి హరీశ్‌రావు సవాళ్లు విసురుతున్నారు. నాలుగేళ్ల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీల అమలు జరిగింది. బీజేపీ యువతను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మోదీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాడు.

వరంగల్ జిల్లా విభజనను వ్యతిరేకించా..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలుగా చేశారు. ఆ సమయంలోనే నేను వ్యతిరేకించా. సీఎంగా ఉన్న కేసీఆర్ నా మాటను పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో వరంగల్ నగరం హైదరాబాద్ తరువాత అభివృద్ధిలో దూసుకుపోతుందనే సంపూర్ణ విశ్వాసం ఉంది. యువతకు రేవంత్‌రెడ్డి స్ఫూర్తి.

కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదు..

ఎమ్మెల్సీ కోదండరామ్



అధికారం పోయినా ఇంకా కేసీఆర్‌కు బుద్ధి రాలేదు. తెలంగాణ నా వల్లే వచ్చిందంటూ ఇప్పటికీ మాట్లాడుతున్నాడు. ఎందరో పోరాటవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ వచ్చింది. మోదీ, కేసీఆర్ ఆలోచనలు ప్రజలను దోచుకుతినడమే. మోదీ మరోసారి అధికారంలోకి వస్తే దేశానికే ప్రమాదకరం. నియంతృత్వం మరింతగా పెట్రేగిపోతుంది.

అసెంబ్లీలో చెల్లని రూపాయి ఇప్పుడు చెల్లుతుందా?

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ చెల్లని రూపాయి. అసెంబ్లీలో ఓడిన రమేశ్‌ను బీజేపీ చేరదీసి కడిగి ప్రజల ముందు తీసుకొచ్చింది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో చెల్లని రూపాయి లోక్‌సభ ఎన్నికల్లో చెల్లుతుందా?.

నగరాన్ని సీఎం దత్తత తీసుకోవాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



వరంగల్ నగరాన్ని బీఆర్ఎస్ పాలకులు అందిన కాడికి దోచుకతిన్నారు. నాలాలను కూడా వదలకుండా ఆక్రమించారు. సెంట్రల్ జైలును కూడా తొలగించారు. చారిత్రక నగరాన్ని ముక్కలు చేశారు. నగరాభివృద్ధి కుంటుపడింది. మాస్టర్‌ప్లాన్ లేదు. అండర్ గ్రౌండ్ లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగరాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి. నాలుగు నెలల కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.100 కోట్లు మంజూరు చేశారు. నాలా పనులతో పాటు కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి మాఢ వీధుల నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి.

వరంగల్ అభివృద్ధి కోసం గళమెత్తుతా..

కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



ఎంపీగా తనను గెలిపిస్తే వరంగల్ నగరాభివృద్ధి కోసం పార్లమెంట్‌లో గళమెత్తుతా. ఇండస్ట్రియల్ కారిడార్, కోచ్ ఫ్యాక్టరీ, ఐటీ, ఎడ్యుకేషన్ హబ్ తదితర అభివృద్ధి కోసం పోరాడుతా.

నామినేషన్ కౌంటర్

ఆరో రోజు (24-4-2024)

దాఖలైన మొత్తం నామినేషన్లు	
వరంగల్	మహ-బాద్
40	31

వరంగల్ (ఎస్సీ) : కడియం కావ్య (కాంగ్రెస్), అరూరి రమేశ్ (బీజేపీ), మారపల్లి సుధీర్‌కుమార్ (2సెట్లు బీఆర్ఎస్) స్వతంత్రులు : చిలువేరు ప్రతాప్, కొయ్యాడ నరేశ్, పి.అచ్యూత్, తాటికాయల సతీష్, బొల్లం విజయ్‌కుమార్

మహబూబాబాద్(ఎస్టీ) : పోరిక బలరాం నాయక్ (కాంగ్రెస్), గుగులోత్ శేఖర్‌నాయక్ (2 సెట్లు- బీఎస్పీ), బానోత్ లింగన్న (బ్లూ ఇండియా పార్టీ), స్వతంత్రులు : పాయం సింగరాజు, సోయం కన్నరాజు, జరుపుల లింగ్యా, జాటోత్ చక్రవర్తి, సుడే వెంకటేశ్వర్లు(2సెట్లు), షైపతి అరుణ్ కుమార్, బానోత్ లింగ్యా నాయక్



నేటితో ఆఖరు..

● నామినేషన్ల దాఖలుకు ముగియనున్న గడువు
● రేపటి నుంచి పరిశీలన ● ఇప్పటి వరకు 52 నామినేషన్ల దాఖలు





వరంగల్ కలెక్టరేట్‌లో వరంగల్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారి ప్రావీణ్యకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, స్వతంత్ర అభ్యర్థి బొల్లం విజయ్‌కుమార్

వరంగల్ కలెక్టరేట్ / మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల దాఖలు పర్వం గురువారంతో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఈ నెల 18న ప్రారంభమైన ఈ ప్రక్రియ గురువారం ముగియనుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రధాన పార్టీలతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తమ నామపత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. సెలవు రోజులు మినహా బుధవారం వరకు ఆరురోజుల్లో వరంగల్ పార్లమెంట్ స్థానానికి మొత్తం 45మంది అభ్యర్థులు 52సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 20మంది అభ్యర్థులు 31సెట్ల నామినేషన్లను అందజేశారు. ఇక గురువారం ఈ ప్రక్రియ ముగియనుండటంతో 26, 27, 28 తేదీల్లో పరిశీలన ప్రక్రియ ఉంటుంది. అనంతరం 29న నామినేషన్ల ఉపసంహరణ జరగనుండగా ఆ తర్వాత గుర్తుల కేటాయింపు జరుగుతుంది. ఈ ప్రక్రియలో ఆరోరోజైన బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు మొత్తం 33నామినేషన్లు దాఖలయ్యాయి.




మహబూబాబాద్‌లో రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్‌కు నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్, స్వతంత్ర అభ్యర్థి సింగరాజు

ఆరో రోజు ఇలా...

వరంగల్‌కు బుధవారం 21నామినేషన్లు రాగా.. వరంగల్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య నామినేషన్ పత్రాలను స్వీకరించారు. బీజేపీ నుంచి అరూరి రమేశ్, కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ తరఫున కడియం కావ్య, బీఎస్పీ అభ్యర్థిగా కల్పన, ధర్మ సమాజ్ పార్టీ నుంచి మేకల సుమన్, స్వతంత్ర అభ్యర్థులుగా చిలువేరు ప్రతాప్ రెండు సెట్లు, కొయ్యడ నరేశ్, పి.అచ్యుత్, తాటికాయల సతీష్, బొల్లం విజయ్‌కుమార్, గాదెపాక అనిల్‌కుమార్, మంద నరేశ్, బొచ్చు రాజు, చిలుముల్ల సుజాత, జన్ను ప్రమీల, బుంగ జ్యోతిరమణ, పుట్ట వినోద్‌కుమార్, పెండ్యాల దేవరాజ్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మారపల్లి సుధీర్‌కుమార్ తరుపున నయీమొద్దీన్ ఒక సెట్, ఇండ్ల నాగేశ్వరరావు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి 12 నామినేషన్లు రాగా.. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన పాయం సింగరాజు, పాల్వంచ మండలం గంగదేవి కుంటకు చెందిన సోయం కన్నరాజు, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం చిలుకమ్మ నగర్ తండాకు చెందిన జరుపుల లింగ్యా, బీఎస్పీ నుంచి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చింతతండాకు చెందిన గుగులోతు శేఖర్‌నాయక్ రెండు సెట్లు నామినేషన్లు వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా జిల్లాలోని కురవి మండలం తాట్యాతండాకు చెందిన జాటోతు చక్రవర్తి, గోండువాన దండకారణ్య పార్టీ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విపసింగారానికి చెందిన సుడే వెంకటేశ్వర్లు (రెండుసెట్‌లు), బ్లూ ఇండియా పార్టీ నుంచి మరిపెడ మండలం లావృతండాకు చెందిన బానోత్ లింగన్న నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, స్వతంత్ర అభ్యర్థులు షైపతి అరుణ్‌కుమార్, బానోత్ లింగ్యానాయక్ రెండోసెట్ నామినేషన్ వేశారు.

పీటలపై ఆగిన పెళ్లి

- ప్రియురాలి ఫిర్యాదుతో వరుడు స్టేషన్‌కు ..

చిట్యాల, ఏప్రిల్ 24: మరికొద్ది గంటల్లో పెళ్లి కూతురి మెడలో వరుడు తాళి కట్టాల్సింది. అప్పటిదాకా సందడిగా ఉన్న ఫంక్షన్‌హాల్‌లో చివరి క్షణంలో కళ తప్పింది. నాలుగేళ్లుగా తనతో సహజీవనం చేసి మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధం అయ్యాడని వరుడిని యువతి నిలదీసింది. బాధిత యువతి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా సంగెం మండలం ఎల్గూరు గ్రామానికి చెందిన యువతితో వరంగల్ రంగశాయిపేటకు చెందిన యువకుడు నాలుగేళ్ల సహజీవనం చేశాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. కాగా మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధం కావడంతో రెండు రోజుల క్రితం సంగెం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాధు చేయడంతో కేసు నమోదైందని వివరించింది. బుధవారం మండలంలోని జూకల్లు శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ముచినిపర్తికి చెందిన యువతితో వివాహం జరుగుందని తెలుసుకుని అక్కడికి చేరుకుంది. పెళ్లిని ఆపేయాలని అక్కడవున్న వారందని కోరింది. అయినా పట్టించుకోకపోవడంతో పోలీసుల రంగప్రవేశంతో పెళ్లి ఆగిపోయింది. పెళ్లి పంచాయతీ సంగెం పోలీస్ స్టేషన్‌కు చేరింది.

ఆర్థిక భరోసా కల్పించేది ఆయిల్‌పాం సాగు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



పామాయిల్ రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖామంత్రి

దమ్మపేట, ఏప్రిల్ 24: రైతులకు ఆర్థిక భరోసా కల్పించేది ఆయిల్‌పాం సాగేనని వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ములుగు జిల్లాకు చెందిన 60 మంది రైతులు బుధవారం పామాయిల్ సాగును పరిశీలించేందుకు లింగాలపల్లి, దమ్మపేట, అప్పారావుపేట పామాయిల్ ప్యాక్టరీని సందర్శించారు. లింగాలపల్లి గ్రామంలోని తుమ్మల వ్యవసాయ క్షేత్రాన్ని ములుగు జిల్లా రైతులు సందర్శించారు. రైతులు మాట్లాడుతూ తాము రెండు సంవత్సరాల క్రితం పామాయిల్ పంటను సాగు చేసామని తమకు పంట సాగు విధానం అర్థం కావడం లేదని కొన్ని మొక్కలు చనిపోతున్నాయని పలువురు రైతులు తుమ్మల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించి మంత్రి పామాయిల్ సాగుపై అర్థమయ్యే రీతిలో వివరించారు. పామాయిల్ గెలలు వచ్చిన తరువాత ఆయిల్‌పెడ్ తీసుకుంటుందని ట్రాక్టర్ కిరాయి సైతం చెల్లిస్తుందని, మూడు రోజులలో పంట డబ్బులు నేరుగా రైతులకు బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. ఏ పంటకు ఇలాంటి సౌలభ్యం లేదని అన్నారు. కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రస్తుతం పామాయిల్ సాగు ద్వారాను నెరవేరుతుందన్నారు. ఇక్కడి ప్రాంతంలో వున్న పామాయిల్ తోటలు చూస్తే అర్థమవుతుందన్నారు. పామాయిల్ సాగుపై అవగాహన లేకపోవటం వల్లే ఆందోళన చెందుతున్నారని తుమ్మల రైతులకు ధైర్యం చెప్పారు. పామాయిల్ సాగులో అంతర పంటల విధానాన్ని తుమ్మల రైతులకు వివరించారు. అనంతరం దమ్మపేటలో పలు పామాయిల్ వ్యవసాయక్షేత్రాలను అప్పారావుపేట పామాయిల్ ప్యాక్టరీని రైతులు సందర్శించారు. మేనేజర్ కళ్యాణ్ రైతులకు ప్యాక్టరీలో క్రషింగ్ విధానాన్ని చూపించి వివరించారు. అంతకు ముందు వ్యవసాయశాఖా మంత్రి తుమ్మలతో సెల్ఫీలు పోటోలు దిగేందుకు ములుగు రైతులు పోటీ పడ్డారు. మొక్కల పెరుగుదల, చీడపీడల గురించి వివరంగా మంత్రి రైతులకు వివరించారు.

నేటి సమావేశాన్ని జయప్రదం చేయాలి

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 24: ములుగులోని లీలాగార్డెన్‌లో ఈ నెల 25న (గురువారం) జరిగే కాంగ్రెస్‌పార్టీ ములుగు నియోజకవర్గ విస్తృతస్థాయి సమా వేశాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపు నిచ్చారు. బుధవారం ములుగులో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని, నియోజకవర్గంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు

కాకతీయఖని, ఏప్రిల్ 24: సింగరేణి భూపాలపల్లి ఏరియా వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫుట్ బాల్ ఆటలో 25 మంది పిల్లలకు, వాలీబాల్ ఆటలో 20 మంది పిల్లలకు, బాస్కెట్‌బాల్ ఆటలో 20మంది పిల్లలకు, హ్యాండ్‌బాల్ ఆటలో 20మంది పిల్లలకు ఈ నెల 26నుంచి 25రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు స్థానిక అంబేద్కర్ క్రీడామైదానంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్‌ను కలిసి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు.

గోదావరిలో దూకిన మహిళను కాపాడిన పోలీసులు

మహదేవపూర్, ఏప్రిల్ 24: మండలంలోని కాళేశ్వరం గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన వృద్ధురాలిని కాళేశ్వరం పోలీసులు బుధవారం కాపాడారు. కాళేశ్వరం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు ఘన్‌పూర్‌కు చెందిన మామిడాల లీల (60) మహిళ ఆర్థిక పరిస్థితితోపాటు అనారోగ్యంతో ఉండడంతో గోదావరిలో దూకేందుకు ప్రయత్నించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్సై భవానీసేన్, పోలీసులు ఆమెను కాపాడారు. కుటుంబ సభ్యులకు ఆమెను అప్పగించారు.

పెళ్లికి వెళ్తూ కానరాని లోకాలకు..

●కారు చెట్టును ఢీకొట్టి మృతి చెందిన కానిస్టేబుల్

● భార్య, కుమారుడికి గాయాలు



ఏక్‌నాథ్ నురోవచె(ఫైల్)

ఏటూరునాగారం, ఏప్రిల్ 24 : బంధువుల పెళ్లికి భార్య, పిల్లలతో కారులో వెళ్తూ ప్రమాదవశాత్తు కారును అదుపు చేయలేక చెట్టును ఢీకొట్టి కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం జీడివాగు సమీపన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా, దేవ్‌కోర్ర గ్రామానికి చెందిన అనిల్ ఏకనాథ్ సురోవచె (40) ఒరిస్సా రాష్ట్రంలోని కోరావుట్ జిల్లా, దాబనేబాద్ గ్రామలోని పోలీస్‌స్టేషన్లో సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్రటరీ రిపోర్స్ సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. కాగా, బుధవారం విశాఖపట్నంలో తమ బంధువుల పెళ్లి ఉంది. ఈ క్రమంలో విధులకు సెలవు పెట్టి విశాఖపట్నంలో జరిగే తమ బంధువుల పెళ్లికి తన భార్య అయోగ్య(34), కుమారుడు రాజ్‌వీర్(4)తో కలిసి కారులో పెళ్లికి వెళ్తున్నారు. కారు ఏటూరునాగారం వయా బూర్గం పహాడ్ మీదుగా రోడ్డు మార్గాన వెళ్తున్న క్రమంలో ఏటూరునాగారం మండల జీడివాగు వద్ద కారు అదుపు కాకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందగా అదృష్టవశత్తు తల్లి, కుమారులు క్షేమంగా గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాని కి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. గాయాలైన భార్య, కుమారుడికి ప్రాథమిక వైద్యం అందిస్తున్నారు. మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు.

ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా సహకరించాలి

- భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 24: ఎన్నికల నిర్వహణ సజావుగా, సక్రమంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ ఎన్నికల కోడ్ ఉల్లంఘణలు, సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంఘం నిబంధనలమేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే సి- విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 24 గంటల పాటు ఫిర్యాదులు చేయొచ్చు అన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలకు అనుమతి ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,597 మంది ఉద్యోగులు ఫాం- 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. మే 2 నుంచి మే 8వ తేది వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కలాశాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి ఫెలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల వ్యయానికి సంబంధించిన ఖర్చుల వివరాలలో ఏదైనా సమస్యలు ఏర్పడితే ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగాకు 8902199830 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు అని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్వో శ్రీనివాస్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గణపురం, ఏప్రిల్ 24: భార్య తిట్టిందని పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చెల్పూరు గ్రామ పంచాయితీ పరిధిలోని కుందూరుపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అల్లం కమలమ్మ, అయిలయ్య దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిసున్నారని తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా వివాహమై వేర్వేరుగా ఉంటున్నారు. ఈక్రమంలో నాలుగు రోజుల క్రితం ఇద్దరు భార్యభర్తలకు గొడవ పడి అయిలయ్య (65) ఇంటివద్దే పురుగుల మందు సేవించాడు. గమనించిన స్థానికులు వెంటనే పరకాలలోని ఓ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పెద్ద కొడుకు మధూకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

గణపురం, ఏప్రిల్ 24: మండలంలోని మైలారం శివారులో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న విషయం విధితమే. టాటా మ్యాజిక్- బైక్‌కు జరిగిన ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఇందులో భాగంగా మండల కేంద్రానికి చెందిన కొలిపాక రాజు (25) వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎస్సై సాంబమూర్తి మృతుడు రాజు అక్క అన్నపూర్ణ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రాజు మేస్త్రీ పనులు నిర్వహించేవాడు. ఈ క్రమంలో మృతుడు రాజు తన ఇద్దరు మిత్రులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లి తిరుగుప్రయాణంలో మైలారం వద్ద టాటా మ్యాజిక్ ఢీ కొట్టిందని తెలిపారు. ఈ క్రమంలో చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. రాజు తల్లితండ్రులు చిన్నతనంలోనే చనిపోగా అక్క వద్దే ఉంటున్నాడు. మృతుడు రాజు అవివాహితుడు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

ఏటూరునాగారం, ఏప్రిల్ 24 : రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహిం చేందుకు ప్రజలు సహకరించాలని ఏటూరునాగారం ఏఎస్పీ గితే మహేష్ బాబాసాహెబ్ అన్నారు. సీఐ మండల రాజు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో బుధవారం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా కూడా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్‌డీఓ

మల్హర్, ఏప్రిల్ 24 : మండలంలోని కొండంపేట, రుద్రారం గ్రామాల్లో సాగుతున్న ఉపాధి పనులను బుధవారం డీఆర్డీవో వసుమతి పరిశీలించారు. గ్రామాల్లో సాగుతున్న ఫిష్ బ్రీడింగ్ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పని చేస్తే ఒక్క రోజు రూ 300 పొందవచ్చన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశంలో కూలీలకు మంచినీళ్ళు, నీడ పందిరి, మెడికల్ కిట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరీష్, ఈసీ మంగీలాల్, టీఏలు రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

కాటారం, ఏప్రిల్ 24: మండలకేంద్రంలో పీఏసీఎస్ కార్యాలయం సమీపంలో కాటారం -మంథని ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. పల్సర్ బైక్, స్కూటీ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో పరికిపల్లికి చెందిన దుర్గం శేఖర్, కాటారం ఇప్పలగూడేనికి చెందిన కుమ్మరి సిద్ధుతో పాటు మరొకరు తీవ్రంగా గాయపడగా వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన శేఖర్ పల్సర్ బైక్‌పై మరో ఇద్దరిని తీసుకుని ఇంటికి వెళ్తున్నాడు. సిద్దు స్కూటీపై మరొకరిని తీసుకుని పనిపై బయటికి వచ్చాడు. రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో అందరు ఎగిరి కింద పడ్డారు. పల్సర్, స్కూటీని నడుపుతున్న శేఖర్, సిద్ధుకు తీవ్రగాయాలు కాగా వెనకాల కూర్చున్న మిగతా ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. శేఖర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు.

రైస్‌మిల్లుపై కేసు నమోదు

మొగుళ్లపల్లి, ఏప్రిల్ 24: మండలకేంద్రంలోని చిట్యాలకు వెళ్లేదారిలో గల సువర్ణలక్ష్మి శ్రీ శ్రీనివాస రైస్‌మిల్లు యజమాని విజయభాస్కర్‌పై పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసినట్లు జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ రాఘవేంద్ర తెలిపారు. ప్రభుత్వం 2022-23 సంవత్సరం వానాకాలానికి సంబంధించిన పీఏసీఎస్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆధాన్యాన్ని మరాడించి సివిల్ సప్లయ్‌కి అప్పగించాలని ప్రభుత్వం సువర్ణలక్ష్మి శ్రీ శ్రీనివాస రైస్‌మిల్లును ఆదేశించింది. కాగా, రైస్‌మిల్లు యజమాని విజయభాస్కర్ రూ.కోటి26లక్షల పీడీఎస్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైస్‌మిల్లులో తనిఖీ చేయగా ధాన్యం లేకుండా ఖాళీగా ఉందని, దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాఘవేంద్ర తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 24: ములుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్(రామప్ప) మండలం ఇంచెంచెరువుపల్లి, పాపయ్యపల్లి గ్రామాల్లోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్, ఏటూరునాగారం ఎక్సైజ్ సంయుక్త ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించగా 80లీటర్ల గుడుంబా, 70కిలోల చక్కెర, డ్రైఫ్రూట్స్‌ను స్వాధీనం చేసుకుని 3500లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశామని అన్నారు. గుడుంబాను రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఫెయిలయ్యామని.. ప్రాణం తీసుకున్నారు

(7వ పేజీ తరువాయి)

ప్రథమ సంవత్సరం బైపీసీ చదివింది. బుధవారం ఫలితాలు ప్రకటించగా.. ఫెయిల్‌కావడంతో మనస్తాపానికి గురైన భార్గవి ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత బయట నుంచి ఇంటికి వచ్చిన తల్లి స్వాతి ఫ్యానుకు వేలాడుతున్న కుమార్తెను చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారువచ్చి కిందకు దించారు. అప్పటికే భార్గవి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. భార్గవి తల్లి స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. ఇక మహబూబాబాద్ మండలం రెడ్యాలకు చెందిన నేతి యాకయ్య, యాకమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె అశ్విని (17) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్‌లో సీఈసీ ప్రథమ సంవత్సర పూర్తిచేసింది. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో కామర్స్ సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురైన అశ్విని తమ సొంత వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అయితే కూతురు బయటకు వెళ్లిందనుకున్న తల్లిదండ్రులు సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో స్నేహితుల ఇళ్ల వద్ద ఆరా తీశారు. ఈ క్రమంలో అశ్విని పొలం వద్దకు వెళ్తున్నాని తమతో చెప్పిందని ఆమె స్నేహితులు చెప్పడంతో అక్కడికి వెళ్లి వెతకగా వ్యవసాయ బావిలో విగతజీవిగా కన్పించింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అయితే ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని మానుకోట రూరల్ ఎస్ఐ దీపికారెడ్డి తెలిపారు.

టీబీజీకేఎస్ అధ్యక్షుడిగా మిర్యాల

గోదావరిఖని, ఏప్రిల్ 24: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడిగా మిర్యాల రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడెం ప్రాంతానికి చెందిన కాపు కృష్ణను ఎన్నుకున్నారు. గోదావరిఖనిలో బుధవారం జరిగిన టీబీజీకేఎస్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నిన్నటి వరకు యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా పని చేసిన రాజిరెడ్డిని అధ్యక్షుడిగా ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక త్వరలో జరుగనున్నది.

మోదీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి తరిమికొట్టాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప), ఏప్రిల్ 24: కేంద్రాన్ని పదేళ్ల పాలించిన మోదీ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి తరిమికొట్ట డంతోపాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క పిలుపునిచ్చారు. బుధవారం ఆమె మండలంలోని నల్లగుంట, రామాంజాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఏడాదికి 100రోజులు పని కల్పించాలని ఉపాధిహామీ చట్టాన్ని తీసుకువచ్చిందని కానీ, ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం కేవలం ఏడాదికి 42రోజులే పని కల్పిస్తుందని అన్నారు. మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100రోజులు పని కల్పించడంతోపాటు పనిముట్లు, కూలీలకు రోజుకు రూ.400 అందిస్తామని అన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతులకు సమన్యాయం అందించాలన్నదే రాహుల్‌గాంధీ లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు. కాగా మండలంలోని రామాంజాపూర్ గ్రామంలోని బీఆర్ఎస్‌పార్టీకి చెందిన డీసీసీబీ డైరెక్టర్, నర్సాపూర్ సహకార సంఘం చైర్మన్ మాడుగుల రమేష్, ఎంపీటీసీ గోపు స్వప్న-వాసుదేవరెడ్డి, నల్లగుంట మాజీ సర్పంచ్ మందల శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ భూక్య శంకర్‌తోపాటు సుమారు 200మంది నాయకులు, కార్యకర్తలు బుధవారం మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా సీతక్క వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

26న రామప్ప భూముల కౌలువేలం

వెంకటాపూర్(రామప్ప), ఏప్రిల్ 24: మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప రామలింగేశ్వరస్వామి దేవాల య భూముల్లో రెండు పంటలు పండించుకునేందుకు ఈనెల 26న కౌలువేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బిల్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోవిందరావుపేటలోని 10ఎకరాల 14గుంటలకు ధరావత్ సొమ్ము రూ.50వేలు, వెంకటాపూర్‌లోని రెండెకరాల నాలుగు గుంటలకు రూ.20వేలు, రామాంజాపూర్ శివారు లక్ష్మీదేవి పేటలోని 10ఎకరాల 15గుంటలకు రూ.40వేలు, బుద్దారంలోని 27గుంటలకు రూ.5వేలు, రామాంజాపూర్ శివారులోని ఎకరం 37గుంటలకు రూ.5వేలు, పాలంపేటలోని 3ఎకరాల 20 గుంటలకు రూ.30వేల ధరావత్ సొమ్మును ఆసక్తి ఉన్నవారు చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు.

అటవీశాఖ ఆధ్వర్యంలో ఫారెస్ట్ సర్వే

వెంకటాపూర్(రామప్ప), ఏప్రిల్ 24: ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు మండలంలోని ఎల్లారెడ్డిపల్లి వెస్ట్‌బీట్ పరిధిలో బుధవారం ఫారెస్ట్ సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఈ ప్రాంతంలో పెరిగే చెట్లు, మట్టి శాంపిల్స్‌ను సేకరించి పరీక్ష చేశారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్‌వోలు కేపీసింగ్, మనోహర్, ఎఫ్‌బీవో నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

మంగపేట, ఏప్రిల్, 24: ములుగు జిల్లా మంగపేట మండలంలోని నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రమిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. మండలంలోని తొండ్యాల- లక్ష్మీపురం 214ఎ, నరేంద్రావుపేటలోని 218ఏ, కొత్త చీపురుదుబ్బలోని 235ఎ, శనిగకుంటలోని 239ఏలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సంబంధిత పోలింగ్ కేంద్రాల బీఎల్వోలతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్స్, లైటింగ్, విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ వంటి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంపీడీవో జి. కృష్ణప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్.ఐ. శ్రీనివాస్, నూతన పోలింగ్ కేంద్రాల బీఎల్వోలు మంకిడి శివ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్

మహాముత్తారం, ఏప్రిల్24: మహాముత్తారం మండలంలోని మీనాజిపేట నుంచి ప్రేమ్‌నగర్ వరకు, ప్రేమ్‌నగర్ నుంచి ఆజంనగర్ వరకు, యామన్‌పల్లి నుంచి ఆజంనగర్ వరకు నిర్మించనున్న రోడ్డు పనుల ప్రాంతాలను జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో భూమి సేకరణ వివరాలను వెంటనే తనకు అందజేయాలని ఆధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టె ప్రాంతం ఎక్కువభాగం అటవీశాఖ ఆధీనంలో ఉండడంతో ఆర్‌అండ్‌బీ ఆధికారులు ఇప్పటికే అటవీశాఖ అధికారులకు నివేధిక అందజేసినట్లు కలెక్టరుకు వివరించారు. తదనంతరం బోర్లగూడెం, ప్రేమ్‌నగర్ గ్రామాలలో పర్యటించిన కలెక్టర్ త్రాగు నీటి సమస్య పై గ్రామస్తులను అడిగి తెలుసుకొన్నారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈఈ ఆర్‌డబ్ల్యుఎస్ నిర్మల , డీఈ రమేష్, ఆర్‌అండ్‌బీ ఏఈ అవినాష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీకి బుద్ధి చెప్పండి

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : ప్రజాసమస్యలను పరిష్కరించని బీజేపీ, బీఆర్ఎస్‌లకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని వీరభవన్‌లో బుధవారం సీపీఐ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ తెలం గాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని, కేంద్రంలోని బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టిందని విమర్శించారు. స్వార్థప్రయోజనాల కోసం పార్టీలను వీడి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిని ఓడించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్‌ను గెలిపించాలి

త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట పట్టణంలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, ఎల్లండి వెంకటిరెడ్డి, బోడ రవినాయక్, భూక్య శ్రీను, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం ఆయన ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతరశాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈసందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్‌స్థాయి అధికారుల ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవికాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, జిల్లాలో వెబ్‌కాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్‌కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఫారం 12-డీ కింద ఇంటి వద్ద ఓటుహక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్‌రూం సిద్ధం చేయాలన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీవో కె.సత్యపాల్‌రెడ్డి, డీఈవో పాణిని, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, తహసీల్దార్లు విజయభాస్కర్, జగదీశ్వర్, ఎన్నికల డీటీలు పాల్గొన్నారు.

భారీగా వాహన తనిఖీలు

మహదేవపూర్, ఏప్రిల్ 24: మండలంలోని కాళేశ్వరం సమీపంలోని మహారాష్ట్ర - తెలంగాణ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును బుధవారం కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి పరిశీలించారు. వాహన తనిఖీలు చేస్తున్న తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడిన ఆయన ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు, కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్‌లు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఏప్రిల్ 24: హైకోర్టు జడ్జీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోర్ట్ పోలియో జడ్జి పుల్ల కార్తీక్‌ను బుధవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో శాశ్వత న్యాయ స్థానం భవనం మంజూరు చేయాలని, న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్దన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, కె. చిరంజీవి, కె. కవిత, కంప అక్షయ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు

కాటారం, ఏప్రిల్ 24:పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మద్దతు పలికారు. పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం వంశీకృష్ణ, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులను కలిసి పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎమ్మార్పీఎస్ కాటారం సబ్ డివిజన్ ఇంచార్జి చంద్రగిరి అశోక్, మండల గౌరవాధ్యక్షుడు చిట్యాల చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కొటపర్తి శ్రీనివాస్, పలు మండలాల నాయకులు సంపత్, మహేష్ ఉన్నారు.

టిప్పర్ లారీ ఢీకొని ఆరు పాడి గేదెలు మృత్యువాత

ఏటూరునాగారం, ఏప్రిల్ 24 : ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి వద్ద బుధవారం మేత కోసం వెళ్తూ రోడ్డు దాటుతున్న 9 గేదెలను అతివేగంతో టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 6 గేదెలు అక్కడికక్కడే మృతి చెందగా, 3 గేదెలు కొన ఊపిరితో ఉన్నాయని బాధితులు తెలిపారు. టిప్పర్ లారీ ములుగు మండలం మల్లంపల్లి నుంచి ఏటూరునాగారం వైపు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. టిప్పర్ డ్రైవర్ రాజు మద్యం తాగి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. కాగా లారీ, డ్రైవర్‌ను పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. రూ. 2 లక్షల వరకు నష్టం జరిగిందని బాధితులు వాపోయారు.

ఎలువాకలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు

మేడారం, ఏప్రిల్ 24 : తాడ్వాయి మండలం ఎలువాక గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుదవారం ఘనంగా జరిగాయి. గ్రామ దేవతలను నిలుపుకొనేందుకు గ్రామస్తులతో పాటుగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు, యువకులు, గ్రామ పెద్ద లు, వ్యాపారులు, రైతులు, వృత్తివ్యాపారలు పలువురు పాల్గొన్నారు. ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్నారు. పాడి పంటలు, వ్యాపారులు కుల వృత్తులు బాగుండాలని పూజలు చేసి గ్రామ దేవతలకు ప్రాణపతిష్ఠలు చేశారు.

ఆగి ఉన్న లారీ కిందకి దూసుకెళ్లిన బైక్..

ప్రమాదం నుంచి బయటపడ్డ ముగ్గురు యువకులు

కాటారం, ఏప్రిల్ 24:మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో లోడ్ లారీ మూలమలుపు తిరుగుతుండగా బైక్ అదుపు తప్పి దాని కిందకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ లారీ అంబేద్కర్ కూడలిలో వీల్ రాడ్ విరిగిపోయి నిలిచిపోయింది. ఎటూ పక్కకు తీయలేని పరిస్థితిలో దాని పక్కనుంచి వాహనాలు వెళ్లసాగాయి. ఈ క్రమంలో మహ దేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన శ్రీనివాస్, సాగర్, కొమ్మయ్యలు బైక్‌పై వస్తూ లారీ వెనక టైర్‌కు ఢీకొని దాని కిందకి దూసుకెళ్లారు. ఈ సమయంలోనే లారీ డ్రైవర్ వాహనాన్ని ముందుకు పోనివ్వడంతో స్థానికులు కేకలు వేయగా ఆపేశాడు. దీంతో యువకులకు ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు.

ట్రాక్టర్, బైక్ ఢీ.. ఒకరి మృతి

మహదేవపూర్, ఏప్రిల్ 24 : ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరు మృతిచెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన మహదేవపూర్ మండల కేంద్రంలోని అయప్ప స్వామి టెంపుల్ వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహదేవపూర్ మండలం ఎడపల్లికి చెందిన కుమ్మరి సాంబయ్య (50) కాటారం -నుంచి మాదాపూర్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో అయ్యప్పస్వామి టెంపుల్ వద్దకు రాగానే ట్రాక్టర్‌ను ఢీకొనడంతో సాంబయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా సాంబయ్య బైక్ వెనుకాల ఉన్న కరుణస్వామికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం హనుమకొండకు తరలించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాపట్ల గొత్తికోయగుంపులో కార్డన్‌సెర్చ్

తాడ్వాయి, ఏప్రిల్ 24: మండలంలోని రాపట్ల గొత్తికోయగుంపులో పస్రా సీఐ శంకర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా గూడెంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి గొత్తికోయల వివరాలు సేకరించారు. అనంతరం గొత్తికోయలను సమావేశపరిచి సీఐ శంకర్ మాట్లాడారు. గూడెంలోకి కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలి, మావోయిస్టులకు సహకరించవద్దని సూచించారు. సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.